APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి : 6 సంచిక : 310 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 19-05-2020 మంగళవారం పేజీలు :4 వెల : రూ.3/-

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమిస్తాం: పవన్

(వి న్యూస్, విజయవాడ) : ఎల్జీ పాలిమర్స్ బాధితుల విషయంలో ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోతే ఉద్యమిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విష వాయువు ప్రభావిత ప్రాంత ప్రజలకు జనసేన అండగా నిలుస్తుందన్నారు. విశాఖ జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులతో ఆయన సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల ఆశలతో ప్రభుత్వం ఆడుకోకూడదని హితవు పలికారు.

మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారని పవన్ అన్నారు. ఇళ్లస్థలాల విషయంలో పేదలను మభ్యపెట్టకుండా అర్హులందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తుల వేలం, అధిక విద్యుత్ బిల్లులు, మద్యం అమ్మకాలపై క్షేత్ర స్థాయి నుంచి పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

డాక్టర్ సుధాకర్ విషయంలో ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని ఆయన్ను విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు నోటికొచ్చినట్లు అసభ్యంగా మాట్లాడితే పనిచేయని చట్టం.. ఓ వైద్యుడి విషయంలో మాత్రం బలంగా పనిచేస్తోందని పవన్ ఎద్దేవాచేశారు.

జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యలు భాదిస్తున్నాయి : ఎమ్ఎల్‌సి బచ్చుల

(వి న్యూస్, మచిలీపట్నం) : జగన్ ఏడాది పాలనలో 900మంది రైతుల ఆత్మహత్యలు భాదిస్తున్నాయని ఎమ్ఎల్‌సి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష్యులు బచ్చుల అర్జునుడు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం మచిలీపట్నం లోని ఆయన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని రద్దు చేసి రైతు భరోసా పేరిట ఒక్కొక్క రైతుకు రూ78.500 మేర మోసం చేశారు అని ప్రభుత్వం పై అర్జునుడు విమర్శలు గుప్పించారు. ఏడాది వైకాపా పాలనలో 900మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ఇది ఇలావుంటే కేంద్రం సరిగా నిధులు విడుదల చేసిన ఆ బిల్లులను చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్నారు అని అర్జునుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డ్‌ఏపీ పేరట రాష్ట్రాన్ని సోల్డ్ ఏపీగా మార్చారు అని పేదలకు ఇళ్ళు, స్థలాల ముసుకులో వైకాపా నేతలు భారీ స్కాముకు తెర తీశారని అర్జునుడు ఆరోపించారు. కారు చౌకగా ప్రజల ఆస్తులను కొట్టేయాలని వైకాపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఉన్న భూములను మార్కెట్ వాల్యూ కు ఆమితే తిరిగి కొనాలంటే రెండున్నర రేట్లు అదనంగా చెలించాల్సి ఉంటుందని దీనితో ప్రజల పై మోయలేని భారం పడుతుందని

అర్జునుడు ఆందోళన వ్యక్తం చేశారు. అస్సలు ప్రజల ఆస్తులను అమ్మే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడిది అని నిలదీశారు. చివరికి ప్రాజెక్టుల్లో నీళ్లను కూడా అమేస్తున్నారు అని ఇటివల సోమశిల ప్రోజెక్టుల 10వేల క్యూసెక్కుల నీళ్లు అమ్ముకునట్లు మీడియాలో కథనాలు వచ్చాయి అని అర్జునుడు తెలిపారు. మరోవైపు కరోనా కిట్ల తయ్యారు, మాస్క్ లు, శానిటైజరులు, బ్లీచింగ్ లో కూడా భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఏడాది పాలనలో గతనికన్న ముడురెట్లు అప్పులు చేశారు అన్నారు. మరోవైపు ప్రజల పై కరెంట్ ఛార్జీల భారం, పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచి మరో భారం మోపరని అర్జునుడు మండిపడ్డారు. రైతులకు 6వేలు ఎగొట్టడం భరోసానా అని ప్రశ్నించారు? ఒక్కో రైతుకు ఏడాదికి 6వేల చప్పున 5ఏళ్లలో 30వేలు ఎగొట్టడం ద్వారా రైతు భరోసా పేరిట ఈ వైకాపా ప్రభుత్వం రైతులను మోసం చేసింది అన్నారు. రైతు భరోసా పథకం కింద అదనంగా 17వేలు ఇస్తున్నట్లు జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు అసత్యం అని అర్జునుడు ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉంటే అన్నదాత సుఖీభవ కింద ఏడాది కి 15వేలు చొప్పున్న ఒక్కో రైతుకు 5ఏళ్లలో 75వేలు 4,5 విడతల రుణమాఫీ కిస్తీలు రూ.40వేలు కలిపి ఒక్కో రైతుకు రూ1.15 లక్షలు వచ్చేవి అన్నారు. వైకాపా ప్రభుత్వం మోసం వల్ల ఒక్కో రైతు రూ78,500 నష్టపోయారు అని అర్జునుడు ధ్వజం ఎత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా కార్యదర్శి పి.వి.ఫణి కుమార్ పాల్గొన్నారు.

మడ అడవుల నరికివేతపై హైకోర్టుస్టేటస్ కో

(వి న్యూస్, అమరావతి) : మచిలీపట్నంలో మడ అడవుల నరికివేతపై ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. మడ అడవులు నరికి ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.. మడ అడవులు నరకడం చట్ట విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాది పేర్కొన్నారు. దీంతో మడ అడవుల నరికివేతపై ధర్మాసనం స్టేటస్ కో విధించింది. అనంతరం నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది.

గ్యాస్ లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు: సీఎం జగన్

(వి న్యూస్, అమరావతి) : దేశంలో ఎక్కడా లేని విధంగా మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ప్రకటించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజీ చాలా బాధాకరమని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విశాఖపట్నంలో విషాదానికి కారణమైన ఎల్జీ పాలిమర్స్‌కు తమ ప్రభుత్వ హయాంలో ఒక్క అనుమతి కూడా ఇవ్వలేదని... 13 వేల టన్నుల స్టైరీన్‌ను రెండు షిప్పుల ద్వారా వెనక్కి పంపినట్లు తెలిపారు. విశాఖ గ్యాస్ లీకేజీ బాధితులతో సీఎం జగన్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి నుంచి బటన్ నొక్కిన సీఎం వైఎస్ జగన్.... ఒకేసారి సుమారు 20 వేల మందికి గ్యాస్ లీకేజీ బాధితుల అకౌంట్లలో పది వేల రూపాయిల చొప్పున మొత్తం 20 కోట్లు జమ చేశారు. విశాఖ కలెక్టరేట్ నుంచి మంత్రి అవంతి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్యే అదీప్ రాజ్, పోలీస్ కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా, జీవీఎంసి కమీషనర్ సృజన, జేసీ వేణుగోపాలరెడ్డి, అరుణ్ బాబు, విశాఖ పశ్చిమ ఇన్ ఛార్జి మరియు మాజీ ఎమ్మెల్యే మల్లా విజయప్రసాద్, బాధితులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

2 గంటల్లో గ్రామాలు ఖాళీ చేయించారు

ఎల్జీ పాలిమర్స్ ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు గురించి సీఎం జగన్ మాట్లాడుతూ.. "ఇలాంటి ఘటన జరిగినప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలో.. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చెప్పాను. ఓఎన్జీసీ గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. ఆ ప్రమాదంలో ప్రమాదంలో సంస్థ రూ. 20 లక్షలు,.. కేంద్రం రూ.3 లక్షలు, రాష్ట్రం 2 లక్షలు అందించాయి. ఘటన జరిగినప్పుడు కఠినంగా చర్యలు తీసుకుంటామని.. కంపెనీలకు హెచ్చరిక ఉండేలా ప్రభుత్వాలు స్పందించాలి. ఓఎన్జీసీ ఘటనలో బాధితులకు రూ.కోటి ఆర్థికసాయం ఇవ్వాలని కోరాను. ఎల్జీ పాలిమర్స్ ఘటనలోనూ నాకు అదే గుర్తొచ్చింది. అందుకే ఎక్కడా జరగని విధంగా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కలెక్టర్, కమిషనర్‌తో పాటు 110 అంబులెన్స్‌లు కూడా ఘటనా స్థలికి చేరుకున్నాయి. 2 గంటల్లోనే గ్రామాల నుంచి ప్రజలను

ఖాళీ చేయించారు. అధికారులు స్పందించిన తీరును అభినందనీయం " అని ప్రశంసించారు.

మానవతా దృక్పథంతో ముందుకు సాగాం..

"మనం అధికారంలోకి వచ్చాక ఎల్జీ పాలిమర్స్‌కు ఒక్క అనుమతి కూడా ఇవ్వలేదు. ఆ సంస్థకు అనుమతి గాని, విస్తరణ గాని... చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే జరిగాయి. అయినా ఎక్కడా మనం రాజకీయ ఆరోపణలు చేయలేదు. మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని మాత్రమే ప్రయత్నించాం. 10 రోజుల్లోపే పరిహారంతో పాటు వైద్య సేవలను పూర్తిగా అందించాం. గ్యాస్ లీక్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆందోళన చెందకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాం. ప్రభావిత గ్రామాల్లోని ప్రతి వ్యక్తికి రూ.10 వేలు ఆర్థికసాయం. వెంటిలేటర్‌పై ఉన్నవారికి రూ.10 లక్షలు ఆర్థికసాయం రెండ్రోజులకు పైగా ఆస్పత్రుల్లో ఉన్నవారికి రూ.లక్ష.. ప్రాథమిక చికిత్స చేయించుకున్నవారికి రూ.25 వేలు ఆర్థికసాయం అందించాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఫిర్యాదులు ఉంటే స్వీకరించండి

ఎల్జీ పాలిమర్స్ ఘటనపై అధ్యయనానికి వేసిన కమిటీలు ఇచ్చే నివేదికల ద్వారా తప్పు ఎవరివల్ల జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం జగన్ స్పష్టం చేశారు. కంపెనీకి సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే ప్రభావిత ప్రాంతాల్లో.. ప్రజల నుంచి కూడా ఫిర్యాదులు స్వీకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. కాగా ఎల్జీ పాలిమర్స్ ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక శానిటేషన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలిపారు. బాధితులకు ప్రత్యేక వైద్యసదుపాయం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాబోయే నెలరోజుల పాటు గ్రామాల్లోనే.. వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. అంతేగాక తాత్కాలికంగా విలేజ్ క్లినిక్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో వైద్య సేవలందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

మండలి సభ్యుడిగా ఉద్ధవ్ ఠాక్రే ప్రమాణం!

(ముంబయి): మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే శాసనమండలి సభ్యుడిగా నేడు ప్రమాణస్వీకారం చేశారు. ఠాక్రేతో పాటు మరో ఎనిమిది మంది కూడా మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం

చేశారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రితోపాటు నూతనంగా ఎన్నికైన సభ్యులను గవర్నర్ అభినందించారు. ఖాళీగా ఉన్న తొమ్మిది స్థానాలకు కేవలం తొమ్మిది మందే నామినేషన్లు వేయడంతో ఫలితం ఏకగ్రీవమైంది. తొమ్మిదిమందిలో శివసేన నుంచి ఉద్ధవ్ ఠాక్రేతో పాటు మరోసభ్యుడు ఉండగా.. బీజేపీ నుంచి నలుగురు, ఎన్సీపీ నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి ఒకరు ఎన్నికయ్యారు. మహారాష్ట్రలో ఏర్పడ్డ 'మహా వికాస్ అఘాడీ' కూటమిలో శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ భాగస్వాములుగా ఉన్న విషయం తెలిసిందే.

ఏపీలో 2282కి చేరిన కరోనా పాజిటివ్ కేసులు

(వి న్యూస్, అమరావతి) : ఏపీ ప్రభుత్వం తాజాగా 9713 శాంపిల్స్ ని టెస్ట్ చెయ్యగా... 52 మందికి పోసిటివ్ అని తేలింది. దీనితో మొత్తం రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 2282కి చేరింది. అయితే వీటిలో 1527 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. మృతుల సంఖ్య



50గా ఉంది. కాబట్టి ఇప్పుడు యాక్టివ్ కేసుల సంఖ్య 705గా ఉంది. అయితే రోజూ కొత్తగా వస్తున్న కేసులు తలనొప్పి తెప్పిస్తున్నాయి. తగ్గుతుందిలే అనుకునేలోపు మళ్లీ నెంబర్ పెరిగిపోతోంది. కొత్తగా నమోదైన కేసుల్లో చిత్తూరులో 12 నెల్లూరులో 7 తమిళనాడు కోయంబేడు మార్కెట్ నుంచి వచ్చినవారు 19 మంది ఉన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 50 మంది ఈ మహమ్మారి కారణంగా మరణించారు.

ఇకపోతే దేశంలో ఈ మహమ్మారి వ్యాప్తి రోజురోజుకి పెరిగి పోతుంది. దీన్ని అరికట్టడానికి ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పాజిటివ్ కేసులు సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో గడిచిన 24 గంటల్లో రికార్డు స్థాయిలో కొత్తగా 5242 కేసులు నమోదు కాగా 157 మంది మరణించారు. అయితే గత రెండు రోజులుగా రోజు దాదాపు వేలల్లో పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. దాంతో సోమవారం నాటికి దేశంలో మొత్తం పాజిటీవ్ కేసుల సంఖ్య 96169కి చేరింది.

వీరిలో 3029 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో 36 824మంది కోలుకోగా 56316 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దేశంలో ఒకే రోజు ఈ స్థాయిలో పాజిటివ్ కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి భారిన పడినవారి సంఖ్య 4801875కి చేరింది. ఇప్పటివరకూ 316671 మంది మత్యువాత పడ్డారు

దేశ వ్యాప్తంగా 96వేలకు చేరిన కరోనా కేసులు

(డిల్లీ): భారత్‌లో కరోనా మహమ్మారి ఉగ్రరూపం కొనసాగుతోంది. గత రెండురోజులుగా దేశవ్యాప్తంగా రోజుకు దాదాపు 5వేల చొప్పున పాజిటివ్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి. తాజాగా గడిచిన 24 గంటల్లో రికార్డు స్థాయిలో కొత్తగా 5242పాజిటివ్ కేసులు, 157మరణాలు నమోదయ్యాయి. ఒకేరోజు ఈ స్థాయిలో పాజిటివ్ కేసులు నమోదుకావడం ఇదే తొలిసారి. దీంతో సోమవారం నాటికి దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 96,169కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 3029 మంది మృత్యువాతపడ్డారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో 36,824 మంది కోలుకోగా మరో 56,316 మంది చికిత్స పొందుతున్నారని ప్రభుత్వం ప్రకటించింది.

దేశంలో ఈ మహమ్మారి తీవ్రత అత్యధికంగా మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, తమిళనాడులలో కొనసాగుతోంది. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో దాదాపు 65వేల కేసులు ఈ నాలుగు రాష్ట్రాల్లోనే ఉన్నాయి. వీటిలో ఒక్కో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 10వేలు దాటింది.

కొవిడ్-19 మహమ్మారి మహారాష్ట్రను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నిన్న ఒక్కరోజే రాష్ట్రంలో అత్యధికంగా 2347 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 33,053కి చేరింది. ఇక ఈ వైరస్ సోకి మరణిస్తున్న వారిసంఖ్య కూడా ఆందోళన కలిగిస్తోంది. నిన్న ఒక్కరోజే రాష్ట్రంలో 63మంది మృత్యువాతపడ్డారు. దీంతో ఇప్పటివరకు కొవిడ్-19 సోకి మరణించినవారి సంఖ్య 1198కి చేరింది.

తమిళనాడులో కరోనా తీవ్రత ఉగ్రరూపం దాలుస్తోంది. రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. నిన్న ఒక్కరోజే తమిళనాడులో 639మంది ఈ వైరస్ బారినపడ్డారు. దీంతో మొత్తం బాధితుల సంఖ్య 11,224కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 78మంది ప్రాణాలు కోల్పోయారు. దేశరాజధాని దిల్లీలో ఆదివారం ఒక్కరోజే 721పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఈ వైరస్ బారినపడిన వారిసంఖ్య 10,054కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 160మంది ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్‌లోనూ కరోనా విజృంభణ కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో నిన్న 421 పాజిటివ్ కేసులు నిర్ధారణ అవడంతో మొత్తం కేసుల సంఖ్య 11,379కి చేరింది. వీరిలో 659మంది ప్రాణాలు కోల్పోయారు. మధ్యప్రదేశ్‌లో మొత్తం 4977 మందికి ఈ వైరస్ సోకగా 248మంది మరణించారు. పశ్చిమ బెంగాల్‌లో 2677 కేసులు నమోదుకాగా 238మంది మృత్యువాతపడ్డారు. రాజస్థాన్‌లో 5202 పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా వీరిలో 131మంది మరణించారు.

మచిలీపట్నం మడ అడవుల నరికివేతపై హైకోర్టు స్టేటస్‌కో

-మడ అడవుల నరికి ఇళ్లస్థలాల పంపిణీకి చర్యలు?

-హైకోర్టును ఆశ్రయించిన న్యాయవాది తిరుమాని విష్ణుతేజ

-నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలు

(వి న్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నంలో మడ అడవుల నరికివేతపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది. వెంటనే నరికివేత తదితర పనులు ఆపి నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై న్యాయవాది తిరుమాని విష్ణుతేజ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మచిలీపట్నం మండలం గిలకలదిండి సమీపంలో హార్బర్‌కు వెళ్లే రోడ్డు పక్కన మడ అడవులు ఉన్నాయి. ఇవి సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం మడఅడవులకు ఎసరు తెచ్చింది. రోడ్డు పక్కన ఉన్న మడ అడవులను నరికివేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ప్రతిపాదన రావడం, ఆప్రతిపాదన మేరకు పనులు చకచకా సాగుతుండటంతో స్థానికులు న్యాయవాది విష్ణుతేజ ద్వారా హైకోర్టును ఆశ్రయించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన హైకోర్టు స్టేటస్‌కో విధిస్తూ నాలుగు వారాల్లో ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.



సిఆర్‌జెడ్ పరిధిలో ఉంటే...

మచిలీపట్నం మండల పరిధిలో ఉన్న మడ అడవులు సిఆర్‌జెడ్ 1జోన్ పరిధిలో ఉన్నాయి. వీటిని ఏం చేయాలన్నా కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకోవాల్సి ఉంది. అలాగే దేశవ్యాప్తంగా క్రిటికల్ మడ ఫారెస్ట్ ఏరియాలో గల 11 జిల్లాల్లో కృష్ణాజిల్లా మడ అడవులు ఉన్నాయి. ఈ మడ అడవుల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టారాదు. కాని ఆయా మడ అడవులు కొట్టేసి ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.. మడ అడవులు నరకడం చట్ట విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాది తిరుమాని విష్ణుతేజ పేర్కొన్నారు. దీంతో మడ అడవుల నరికివేతపై ధర్మాసనం స్టేటస్ కో విధించింది. అనంతరం నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది.

V న్యూస్

పాఠాలు నేర్వాల్సిన యువత

కొవిడ్ వ్యాధి ఎక్కువగా వృద్ధులనే బలిగొంటుందని, యువతకు దాన్ని తట్టుకునే సహజ శక్తి ఉందని వింటున్నాం. భారత జనాభాలో 65 శాతం 35 ఏళ్ల లోపు యువజనులే కావడం మనకు వరమని సంబరపడుతున్నా, వయసుతో వచ్చే అనుభవాన్ని కరోనా కాటువల్ల కోల్పోతున్నామన్నది కలవరపరచే వాస్తవం. ప్రపంచయుద్ధం, స్వాతంత్ర్య పోరాటం, దేశవిభజన తెచ్చిపెట్టిన హింసాయుత మత కలహాలను ముందుతరాల నేతలు, అధికారులు చూశారు, నిభాయించారు. స్వాతంత్ర్యానంతరం కరవుకాటకాలు, ఆహార కొరత, ఇరుగుపొరుగు దేశాలతో యుద్ధాలు, తుపానులు, భూకంపాల వంటి ప్రకృతి ఉత్పాతాలను తట్టుకుంటూనే ఆనకట్టలు, పరిశ్రమలు స్థాపిస్తూ నవ భారత నిర్మాణానికి పాటుపడ్డారు.

స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశజనాభా 31.4 కోట్లు మాత్రమే. 1960ల వరకు దేశంలో తరచూ కలరా వ్యాధి ప్రబలుతూ ఉండేది. వృద్ధ తరంవారికి వాటిని అధిగమించిన అనుభవం ఉంది. 1991 ఆర్థిక సంస్కరణల తరవాత కొత్తతరం నాయకులు, నిర్వాహకులు తెరమీదికి వచ్చారు. వారి సీనియర్లు మహా అయితే 1980లలో పగ్గాలు చేపట్టి ఉంటారు. ముందు తరాలవారికి ఎదురైన సవాళ్లు వీరికి పూర్తిగా కొత్త. దీంతో కొవిడ్ వంటి అనూహ్య విపత్తులు వచ్చిపడితే వాటిని ఎదుర్కోవడానికి కావలసిన భావనలు, అనుభవాలు వీరికి కొరవడ్డాయి. ముందు తరాలవారు మరణించడం, లేదా పదవీవిరమణ చెందడం వంటి కారణాలతో వీరికి మార్గదర్శకత్వం ఇచ్చేవారు లేకుండాపోతున్నారు. భారతీయ వ్యవస్థలో కీలకమైన ఉద్యోగి-అధికారి గణం(బ్యూరాక్రసీ)లో, సైన్యాధికార యంత్రాంగంలో ఈ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 1971 బంగ్లాదేశ్ యుద్ధమే మన సైన్యం నిర్వహించిన చిట్టచివరి ప్రధాన యుద్ధం. రేపుటాంకులు, యుద్ధ విమానాలు, నౌకలతో శత్రుదేశంపై విరుచుకుపడాలంటే వారికి అనుభవంగల నాయకత్వం పూర్తిస్థాయిలో లభ్యం కాకపోవచ్చు. చాలా సంస్థలు తమ చరిత్ర, అనుభవాలు, స్మృతులను నిక్షిప్తం చేసుకున్నాయి. అవి భావితరాలకు కరదీపికలవుతాయి. రేపు వచ్చిపడే ఉపద్రవాలు, సవాళ్లను దీటుగా ఎదుర్కోవడానికి పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు తోడ్పడతాయి. మనం ఇప్పటికైనా మేల్కొనాలి. వేగంగా అనుభవాలు, విజ్ఞాన సంపద, స్మృతులను భావి కార్యాచరణకు అందించే పనిని మొదలుపెట్టాలి.

పూర్వం సంభవించిన ఉత్పాతాలు, ప్రకృతి వైపరీత్యాలు, వాటిని మనం అధిగమించిన తీరును కాలబద్ధంగా రికార్డుల్లో నమోదు చేయాలి. నిన్నమొన్నటి వరకు దస్త్రాల్లో నమోదైనవాటిని డిజిటల్ పద్ధతిలో చేయవచ్చు. పాత రికార్డులను డిజిటలీకరించవచ్చు. బ్రిటిష్ వలసపాలననాటి రికార్డులను, నివేదికలను 2015 నుంచే డిజిటలీకరించడం మొదలుపెట్టింది. ఈ ప్రక్రియలో పుస్తకాలు, పాత రికార్డులతోపాటు ఫైళ్ళ మీద రాతలు, గతంలో ఎదుర్కొన్న సమస్యలు, సవాళ్లను ఎదుర్కొన్న తీరులో చేసిన పొరపాట్లు, సాధించిన విజయాలను, వాటికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలనూ నిక్షిప్తం చేయాలి. పాత కాలపు దస్త్రాలు భారత్‌లో పలుచోట్ల లభ్యమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఇక్కడ ప్రస్తావించాలి. మచిలీపట్నంలోని ఈ కార్యాలయంలో 1840నాటి ఈస్టిండియా కంపెనీ దస్త్రాలు ఉన్నప్పటికీ, వాటి సంరక్షణ చూసేవారు లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆ రికార్డులను సత్వరం డిజిటలీకరిస్తే ముందు తరాలకు పరిశోధనాగారంగా అవి ఉపయోగపడతాయి. ఇలాంటి పురాతన పత్రాలు అనేక జిల్లా కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. బ్రిటిష్ వారికన్నా ముందు మొఘలులు, విజయనగర, మరాఠాల పాలనానుభవం, శాసనాలు, కైఫీయతులు, ఫర్మానాల రూపంలో ఎక్కడెక్కడో పడి ఉన్నాయి. ఇంకా మౌఖిక, జానపద, గ్రామీణ సాహిత్యం, పత్రాల్లోనూ పూర్వకాలంనాటి వైపరీత్యాల గురించి, వాటిని నిభాయించిన తీరు గురించి ఎంతో సమాచారం నిక్షిప్తమైఉంది. వీటి సారాన్ని మన పాఠ్య గ్రంథాల్లో పొందుపరచి బాలలు, యువతకు బోధించాలి. మన ఉద్యోగులు, అధికారులకు భావి సవాళ్లను ఎదుర్కోవడంలో శిక్షణ ఇచ్చేందుకు పురాతన నివేదికలను ఉపయోగించుకోవచ్చు. కొవిడ్ వంటి అనూహ్య మహమ్మారులను అధిగమించడానికి తోడ్పడతాయి.

హనుమాన్ చాలీసా పారాయణం

(విన్యూస్, మచిలీపట్నం) : చిన్నజీయరు స్వామివారి మంగళ శాసనములతో హానమాన్‌జయంతి సందర్భంగా గత నాలు రోజులుగా లోకకళ్యాణార్థం కరోనా వైరస్ నిర్మూలనకు సుందర కాండ పారాయణం, హానుమాన్ చాలీసా పారాయణ బచ్చుపేట వాస్తవ్యులు చల్లా రామచంద్ర

మూర్తి ఇంట్లో బుర్రా రాజగోపాలాచార్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గా జుల భగవాన్, వాసుదేవా మెడికల్, ప్రసాద్, ఫణి, కృష్ణ సునందశ్రియ తదితరులు పాల్గొన్నారు.

ఇరు శాఖల సమన్వయంతోనే అక్రమ మద్యం అడ్డుకోగలం : ఎస్పీ

(విన్యూస్, మచిలీపట్నం) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ అక్రమ రవాణా, నాటు సారా తయారీని పూర్తిగా నిర్మూలించే నేపథ్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ప్రారంభించడం జరిగింది దానిలో భాగంగా జిల్లాకు ఒక ఎన్ఫోర్స్మెంట్ అధికారి ని నియమించారు. అందులో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రవీంద్ర బాబు జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో కొత్తగా నియమితులైన ఎన్ఫోర్స్మెంట్ అధికారి వకుల్ జిందాల్‌కి జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిస్థితులను తెలిపేందుకు, అలాగే పోలీస్ ఎక్సైజ్ శాఖ యొక్క సమన్వయం మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఇరు శాఖల కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ హాజరైన పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఈ సమావేశం యొక్క ఉద్దేశాన్ని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోలో భాగంగా పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖ వారు సమన్వయం కలిగి విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలోకి ఏ మార్గాల గుండా అక్రమ మద్యం ప్రవేశించకుండా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. మారుమూల గ్రామాల్లో తండ ప్రాంతాలలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించే చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నాటు సారా తయారీ దారులను గుర్తించి వారందరికీ కౌన్సిలింగ్ లు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఉన్న తయారీదారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు స్పందించి వారిలో పరివర్తన చోటుచేసుకొని స్వచ్ఛందంగా వారు తయారీకి ఉపయోగించే పాత్రలను పోలీసువారికి స్వాధీనం చేసి ఇకపై తయారీకి పాల్పడమని ప్రతిజ్ఞ చేశారు.

ఇలా ఇంకా మిగిలిన గ్రామాల్లో వారు కూడా ఈ నాటు సారా తయారు జోలికిపోకుండా పూర్తి కట్టడి చేస్తూ వారిలో పరివర్తన తీసుకురావాలని అది ఇరు శాఖల సమన్వయం తోనే సాధ్యమని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారి అయిన జిందాల్ మాట్లాడుతూ మీ అందరితో ఇలా కలవడం చాలా సంతోషమన్నారు. మనమందరం ఒక జట్టుగా ఏర్పడి జిల్లాలో అక్రమ మద్యం నాటు సారా తయారీ అనేది లేకుండా చేయాలన్నారు.

జీవో 43 అమలును రద్దు చేయాలి

(విన్యూస్, మచిలీపట్నం) : మెడికల్ పీ.జీ సీట్ల రిజర్వేషన్ల లో అనుసరిస్తున్న జీ.వో నెంబర్ 43 అమలును రద్దు చేయాలని కోరుతూ బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి.వి.సత్యనారాయణ ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందించారు. బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సోమవారం, స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద కృష్ణా జిల్లా బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కె.వి.వి సత్యనారాయణ మెడికల్ పీ.జీ సీట్ల రిజర్వేషన్ల లో అనుసరిస్తున్న జి.ఓ నెంబర్ 43 అమలును రద్దుచేసి, సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు పరచాలని కోరుతూ ఆర్డీవో ఖాజావలి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బీ.సీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు జీ.వో నెంబర్ 43 వల్ల అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం జరిపిన నేషనల్ పూల్ లోని 9,550 మెడికల్ పీ.జీ సీట్లకు జరిగిన అడ్మిషన్లలో ఓ.బీ.సీలకు ఇవ్వవలసిన 27 శాతం రిజర్వేషన్ ను పాటించకపోవడంతో, 2, 207 మంది ఓ.బి.సి లు తమ సీట్లను నష్టపోయారని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రం తప్ప దేశంలోని మిగతా రాష్ట్రాలన్నీ సంబంధిత సీట్ల భర్తీకు రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తున్నాయన్నారు. మరి ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం 2013లో రూపొందించిన జీ.వో నెంబర్ 43 ను అనుసరించి మెడికల్ పీ.జీ సీట్లను భర్తీ చేస్తుండడంతో బీ.సీ, ఎస్సీ,ఎస్.టీ విద్యార్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. జరుగుతోన్న అన్యాయాన్ని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా బీ.సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబంధిత అంశంపై వినతి పత్రాలు అందించడం జరుగుతొం దన్నారు. దీనిలో భాగంగా కృష్ణా జిల్లా బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ కు వినతి పత్రాన్ని అందించడం జరిగిందని సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుమాని శ్రీమన్నారాయణ మూర్తి, భోగిరెడ్డి వెంకటేశ్వర్లు, మౌలాలి, మురళీధర్, షేక్ బాషా, పెద్దిబోయిన నాగరాజు, గున్నం నాగబాబు, బెల్లంకొండ ధర్మారావు, వెంకట సుబ్బారావు తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

బహుదూరపు బాటసారికి కొండంత సహాయం అందించిన మీకు కృతజ్ఞతలు : జిల్లా ఎస్పీ

(విన్యూస్, మచిలీపట్నం) : ప్రాంతం కాని ప్రాంతానికి జీవనోపాధి కోసం వచ్చి, కరోనా కోరల్లో చిక్కుకుని జీవనాధారం కష్టమైన వలస కూలీలు రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కాలినడకన పాదరక్షలు కూడా లేకుండా వారి ప్రాంతాలకు పయనమైన వారికి వారి వంతు సహాయంగా విజయవాడ కు చెందిన పాపులర్, ప్రింట్స్ షూ మార్ట్ యజమానులు 1000 జతల పాదరక్షలను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్‌కి అందజేశారు. సుమారు 2 లక్షల రూపాయలు విలువ చేసే స్త్రీలు, పురుషులు, చిన్నారులకు కావలసిన 1000 జతలను పాపులర్ షూ మార్ట్ యజమాని సంకేత్, ప్రింట్స్ షూ షాప్ యజమాని ప్రశాంత్ వాటిని ఎస్.పికి అందజేసి వారికి తమ వంతు సహాయం చేయడానికి ఆ భగవంతుడు అనుగ్రహించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని భావోద్వేగంతో వారి సంతోషాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి సమయంలో మీరు అందించే సహాయానికి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పొట్ట చేతపట్టుకొని రాష్ట్రం కాని రాష్ట్రానికి వలసగా వచ్చి కరోనా వైరస్ ప్రబలడం తో ప్రభుత్వాలు ప్రకటించిన లాక్ డౌన్ కోరల్లో చిక్కుకుని తినడానికి తిండి లేక, ఉండటానికి ఆవాసం లేక వలస కూలీలు పడుతున్న వేదన వర్ణనాతీతం అన్నారు. ఇదంతా ఒక వైపు అయితే వారి సొంత ప్రాంతాలకు చేయడానికి కనీసం ప్రయాణ మార్గాలు, రవాణా సౌకర్యాలు లేక కాలినడకన ప్రయాణమైన బాటసారులకు అడుగడుగునా అవరోధాలే అని, ఎర్రటి ఎండ లో కాలికి ధరించడానికి సరైన పాదరక్షలు లేకుండా రోడ్డుపై నడుస్తూ, పుండ్లు పడిన కాళ్లతో వారు సాగిస్తున్న ప్రయాణం వర్ణనాతీతం అని, అలా ప్రయాణం సాగించడానికి ఇబ్బందిపడుతున్న వలస కూలీలకు మీరు అందించే సహాయం వెలకట్టలేనిదని ఎస్పీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదరక్షలను జిల్లా వ్యాప్తంగా ఉన్న అంతర్రాష్ట్ర చెక్పోస్టుల వద్ద కు పంపడం జరుగుతుందని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ ఏర్పాటు

(విన్యూస్, మచిలీపట్నం) : మంగినపూడి కి వెళ్ళే దారిలో కొత్తపూడి సెంటర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ అచ్చాబా, వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, డైరెక్టర్స్ , ఇంచార్జి సెక్రెటరీ పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులు పడలేదని ఆందోళన చెందకండి : మంత్రి పేర్ని నాని

(విన్యూస్, మచిలీపట్నం) : సాగు పెట్టుబడి కోసం రైతులు ఏ మాత్రం ఇబ్బంది పడకుండా వారికి నేరుగా ఆర్థిక సహాయం చేసే 'వైయస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్' పథకాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మూడు రోజుల క్రితం ప్రారంభించారని రైతు భరోసా డబ్బులు ఇంకా తమ ఖాతాల్లో పడలేదని ఆందోళన చెందకండని రాష్ట్ర రవాణా , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) స్పష్టం చేశారు. సోమవారం ఉదయం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ తన కార్యాలయంకు వచ్చిన ప్రజలను మంత్రి పేర్ని నాని ఆప్యాయంగా పలకరించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొన్నారు. మచిలీపట్నం నిజాంపేటకు చెందిన సాలా వెంకటేశ్వరరావు అనే రైతు తనకు అరిసెపల్లిలో 2 ఎకరాల పొలం ఉందని, రైతు భరోసా డబ్బులు తన బ్యాంకు ఖాతాలో పడలేదని మంత్రి ఎదుట వాపోయాడు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా, వెంటనే 1902 కాల్ సెంటర్కు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందిస్తారని, ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని బ్యాంకులు ఏ రుణ ఖాతాలో జమ చేసుకునే వీలు లేదన్నారు. లాక్డౌన్ సమయంలో రైతులను ఆదుకోవడం కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి మాత్రమే దక్కిందని మంత్రి పేర్ని నాని వెల్లడించారు. ప్రతి విషయంలో రైతులకు మంచి జరగాలని ఈ ప్రభుత్వం పరితపిస్తోందని అందుకే చెప్పిన దాని కంటే ముందే, ఇస్తానన్న దాని కన్నా ఎక్కువ సహాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటవుతున్నాయని, కరగ్రహారం పంచాయతీ పరిధిలో నూతనంగా ఇళ్లస్థలాలు ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తుందని ఆ సమీపంలో చేపలను విక్రయించుకొనేందుకు కొంత స్థలం కేటాయించాలని మాజీ మత్సకార సొసైటీ అధ్యక్షులు చిప్పల నాగేశ్వరరావు మంత్రి పేర్ని నానిని కోరారు.

టిడిపి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో ధర్నా

(విన్యూస్, మచిలీపట్నం) : డాక్టర్ సుధాకర్ అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం టిడిపి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి ఖండిస్తూ స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో గల అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి ఎస్సీ సెల్, దళిత సంఘాలు టిడిపి నాయకులు నిరసన తెలిపారు.

పెరిగిన విద్యుత్ బిల్లులను తగ్గించాలి. సి.పి.ఎం ఆధ్వర్యంలో నిరసన

(విన్యూస్, పెదపాడు) : పెరిగిన విద్యుత్ బిల్లులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సి.పి.ఎం ఆధ్వర్యంలో స్థానిక నర్రా ఆంజనేయులు భవనం వద్ద నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విద్యుత్ బిల్లుల భారం, దారుణం అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈసందర్భంగా సి.పి.ఎం జిల్లా కమాటీ సభ్యుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రియల్,మే నెలల్లో వినియోగదారులకు విద్యుత్ బిల్లులు భారీగా వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా విపత్తు లాక్ డౌన్ తో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మోపడం దారుణమని విమర్శించారు. ఏప్రియల్ నుండి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ టారీఫ్ శ్లాబుల్లో మార్పులు చేసిన ఫలితంగానే బిల్లులు పెరిగాయని,మార్చి నెల రీడింగ్ ఏప్రియల్ తీయాలని అలా జరగలేదన్నారు. బిల్లులు చెల్లించలేదనే పేరుతో అపరాధ రుసుం విధించారని,రీ-కనెక్షన్ చార్జీలు వనియోగదారులపై వడ్డించి నడ్డివిరిచారన్నారు. ఫెనాల్టీలు,రీకనెక్షన్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టంలో సవరణలు చేస్తోందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టే విధంగా వినియోగదారులకు ఉన్న రాయితీలు ఈచట్ట సవరణ ద్వారా రద్దు కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల విద్యుత్ హక్కులను హరించివేస్తోందన్నారు. సవరణలు అమలు జరిగితే ప్రజలు ఎన్నో రెట్లు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. విద్యుత్ భారాలను అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు లింగం కృష్ణారావు,గుండపనేని సురేష్,షేక్ కరీముల్లా, ముసునూరి కొండలరావు, సిఐటియు నాయకులు రెడ్డి లక్ష్మణరావు,ఎం.వి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం మచిలీపట్నంలో పర్యటించిన సెంట్రల్ టీం- కోవిడ్ -19 చర్యలు సంతృప్తికరం సెంట్రల్ టీం

(విన్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నంలో కోవిడ్ -19 ప్రత్యేక కేంద్ర అధికారుల బృందం పర్యటించి కరోనా వ్యాప్తి నివారణ చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది. సోమవారం ఇద్దరు కేంద్ర అధికారులతో కూడిన కోవిడ్ -19 కేంద్ర బృందం డా. వివేక్ ఆదిష్ మరియు డా. రుచి గేలాంగ్ లు మచిలీపట్నంలో పర్యటించి కరోనా వ్యాప్తి నివారణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పరిశీలించారు . తొలుత కేంద్ర బృందం డిఎం అండ్‌హెచ్‌వో కార్యాలయం చేరుకుని వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించింది. మచిలీపట్నంలో ఇప్పటి వరకు 7 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని, వారి వివరాలు, వారి ప్రైమ్రరీ, సెకండరీ కాంటాక్టుల వివరాలు వారికి నిర్వహించిన పరీక్షలు అదే విధంగా ఇప్పటి వరకు కరోనా అనుమానితులకు నిర్వహించిన పరీక్షలు గురించి అధికారులు సెంట్రల్ టీంకు వివరించారు. కరోనా అనుమానితులను ఉంచడానికి నిర్వహిస్తున్న క్వారంటైన్ కేంద్రాలు అక్కడి సౌకర్యాలు గురించి అధికారులు తెలిపారు. పాజిటివ్ కేసులు నమోదైన చిలకలపూడి, సుకర్లాబాద, గాందీనగర్ ప్రాంతాలలో రెడ్‌జోన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెడ్‌జోన్లలో ఎవ్వరు బయటకు రాకుండా లాక్‌డౌన్ పూర్తిగా అమలు చేస్తున్నట్లు ఇంటింటికి పాలు, నిత్యవసరాలు వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్. శివరామకృష్ణ, డా. బాలసుబ్రమణ్యంలు, సిఐ వెంకటనారాయణ సెంట్రల్ టీంకు వివరించారు. అనంతరం సెంట్రల్ టీం గాంధీనగర్ రెడ్‌జోన్ ఏరియాలో పర్యటించారు. లాక్‌డౌన్ అమలు తీరు సిఐ వెంకటనారాయణ సెంట్రల్ టీంకు వివరిస్తూ లాక్‌డౌన్ పటిష్టవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ డ్రోన్ కెమోరాలతో లాక్‌డౌన్ అమలుతీరు పర్యవేక్షణ కార్యక్రమం సెంట్రల్ టీం పరిశీలించింది. అనంతరం సెంట్రల్ టీం జిల్లా కేంద్ర ఆసుపత్రి సందర్శించి సూపరింటెండెంట్ డా. ఆర్ . రాంజీనాయక్‌తో సమావేశచుమై కరోనా టెస్టులు ఐసోలేషన్ వార్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 2000 కరోనా టెస్టులు నిర్వహించామని 20 బెడ్‌లతో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేశామని, పీపీఇ కిట్లు , మాస్కులు స్టాక్ వివరాలు వైద్యులు, సిబ్బంది వివరాలు సూపరింటెండెంటు సెంట్రల్ టీంకు వివరించారు. బందరు తహసిల్లారు డి. సునీల్ బాబు, డా. వంశీకృష్ణ, డా. లక్ష్మీబాల, డా. అమృత తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందిస్తున్న కోడూరు మండల తాసిల్దార్ పాషా

(విన్యూస్, కోడూరు) : కోడూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో ఎన్ఆర్జీఎస్ పథకం క్రింద సోమవారం వరకు ఎంతమందికి పని కల్పించారో తెలియజేయాలని మండల తాసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందించగా దానికి తక్షణమే స్పందించిన



లతీఫ్ పాషా సోమవారం వరకు ఎనర్జీఎస్ పథకం క్రింద పని చేసిన వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి బండే శ్రీనివాసరావు, కోడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు జరుగు వెంకటేశ్వర రావు, మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, బండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నాణ్యతలేని శనగల పంపిణీ

(విన్యూస్, అమరావతి) : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న శనగలు నాణ్యత నాణ్యత లోపించడంతో తినటానికి అనుకూలంగా లేవని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు పెడుతున్నారూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న శెనగలు బియ్యం నాణ్యత లోపించాయి సెనగలు కలిసి నల్లగా మారి చెత్తా చెదారం తో ఉన్నాయి బియ్యం వండిన తర్వాత బంక గా ఉ



ండటంతో తినటానికి బాగుండటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లా రైతాంగానికి అండగా కె.డి.సి.సి. బ్యాంకు

(విన్యూస్, మచిలీపట్నం) : కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక ప్యాకేజిని వినియోగించుకునేందుకు కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు కసరత్తులు ప్రారంభించినదని బ్యాంకు చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డి నాయకత్వంలో కోవిడ్-19 వలన రైతులకు కలిగిన నష్టనివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థికమంత్రివర్యులు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజి ప్రకారం అధిక ప్రాధాన్యము వ్యవసాయమునకు, మౌలిక సదుపాయములకు, పాడి పరిశ్రమకు, పశు మరియు మత సంపద పెంపొందించుటకు, తేనెటీగల అభివృద్ధికి కల్పించుట జరిగినది. ఇట్టి రైతులకు అవసరమైన ఋణ సదుపాయం కల్పించేందుకుగాను దేశములోని అన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో అయిదవ స్థానం పొందిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా నూతన ఋణ ప్రణాళికలు రూపొందించి అమలుపరచుటకు చర్యలు చేపట్టబడుచున్నవి. ఇందు నిమిత్తం బ్యాంకు చైర్మన్ ఆదేశముల మేరకు బ్యాంకు సీనియర్ అధికారులు రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉండే ఋణ పథకములు రచించుటలో నిమగ్నమైయున్నారు. కేంద్ర ప్రభుత్వం వారు ప్రకటించిన ప్యాకేజీ యొక్క మార్గదర్శకాలు రూపొందించుటకు నాబార్డు వారికి మరియొక రెండు వారములు గడువుపట్టనున్నందున జిల్లాలోని ఆదర్శ రైతులు, మేధావులు, శాస్త్రవేత్తలు రైతుల యొక్క దీర్ఘకాలిక ప్రయోజనములు దృష్టిలోయుంచుకొని, బ్యాంకు ద్వారా వారికి అవసరమైన విధముగా ఋణ వితరణ చేయుటకుగాను తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇ-మెయిల్ అడ్రస్‌కు పంపవలసిందిగా బ్యాంకు చైర్మన్ అయిన యార్లగడ్డ వెంకట్రావ్ కోరియున్నారు. సదరు విలువైన సలహాలు, సూచనలు ఖచ్చితముగా పరిగణనలోనికి తీసుకొని ఈ జిల్లా రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం ఒనగూరే విధంగా బ్యాంకు పరపతి, పరపతేతర సేవలు నిరంతరం అందజేయుటకు సిద్ధంగా ఉన్నదని బ్యాంకు చైర్మన్ తెలిపారు.

పుచ్చకాయ లు పంపిణీ

యం. వి. రావు. ఫౌండేషన్, శంకర్ ట్రస్ట్ చేయూత.

(విన్యూస్, కోట) : కోట మండలం లోని చెందోడు గ్రామం నకు చెందిన యం. వి రావు ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సోమవారం నాడు పుచ్చకాయలు పంపిణీ చేసారు. కోట మండలం లోని చెందోడు, కోట గ్రామాలలో వేసవి కాలంలో ప్రజలకు కొంత

మేర ఉపశమనం కలుగుతుందని,ఆ మేరకు నిరుపేద ప్రజలకు వేసవి ఊరట కలిగించే విధంగా చల్లని పుచ్చకాయల ను గ్రామీణ ప్రాంత ప్రజల కు సోమవారం నాడు యం. వి రావు ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. కరోనా వైరస్ కారణంగా కేంద్ర ప్రభుత్వం 4 వ విడత ను కూడా ప్రజలు ఇంటికి పరిమితం కావాలని తద్వారా మహమ్మారి ని అరికట్టేందుకు అవకాశం ఉందని యం. వి రావు ఫౌండేషన్, శంకర్ ట్రస్ట్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యం వి రావు ఫౌండేషన్, శంకర్ ట్రస్ట్ నిర్వహకులు పాల్గొన్నారు.

పంటబోదె కు నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని స్పందనలో రైతుల వినతి

(విన్యూస్, హనుమాన్‌జంక్షన్): బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలోని వ్యవసాయ రైతులు తమ భూములకు పంటబోదె ద్వారా నీరు ప్రవహించునట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ టి.కిరణ్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. కాకులపాడు గ్రామంలోని మా వ్యవసాయ భూములలోనికి ప్రవహించవలసియున్న పంటబోదెను సమీపంలోని

ఇళ్ళనివాసులు పూడ్చివేసినారు. సదరు కారణముగా మాకు కాకులపాడు చానల్ కుండీల వద్ద నుండి మా భూములలోనికి రావలసిన నీరు పంటభూములకు ప్రవహించుట లేదు. సదరు కారణముగా మా వ్యవసాయ భూములకు పంటనీరు అందకు మేము చాలా యిబ్బందులు పడుచున్నాము. అంటూ మా పంట పొలాలలోనికి కాకులపాడు చానల్ కుండీల వద్ద నుండి మా భూములలోనికి రావలసిన నీటిని స్థానికంగా వున్న పంట బోదెనుండి నీరు క్రమంగా వచ్చుటకు పంటబోదె ఆక్రమణలను వెంటనే తొలగించి మా పంటబోదె ద్వారా మాకు నీరు ప్రవహించునట్లు తగు చర్యలు వెంటనే తీసుకొని రైతులమైన మాకు న్యాయం చేకూర్చ వలసినదిగా తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ టి.కిరణ్ కుమార్ స్పందిస్తూ అర్జీ నీ పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పడకల శ్రీనివాసరావు, వీరపనేని నాగేంద్ర తదితర రైతులు పాల్గొన్నారు.

ఎడిసిపి రవిచంద్ర ఆధ్వర్యంలో వలస కార్మికులకు మజ్జిగ పండ్లు పంపిణి

(విన్యూస్, విజయవాడ) : ఏ డి సి పి రవి చంద్ర ఆధ్వర్యంలో వలస కార్మికులకు, పాదచారులకు మజ్జిగ,పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం పాత బస్టాండ్ కంట్రోల్ రూమ్ వద్ద సెక్టర్ వన్ రెండవ పట్టణ ట్రాఫిక్ పోలీస్ వారిచే డిజిపి, సి పి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎ డి సి పి రవి చంద్ర పేర్కొన్నారు పేర్కొన్నారు. గతంలో ఎండా కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు అనేక స్వచ్ఛంద సంస్థల వారు చలివేంద్రాలు నెలకొల్పేవారేవరని నేడు లాక్ డౌన్ కారణంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం లేదన్నారు.ఆనంతరం ఎసిపి టు వేంకట నారయణ మాట్లాడుతూ ప్రతి ఓక్కరు సామాజిక దూరాన్ని పాటించి కరోనా నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో 2వ పట్టణ ట్రాఫిక్ సిఐ బాలశౌరి,యస్.ఐ.సర్వేశ్వరావు, వేంకటేశ్వరావు తదితర కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కోవిడ్ 19 కేంద్ర బృందం మాచర్లలో పర్యటన

(విన్యూస్, మాచర్ల): కోవిడ్ 19 కేంద్ర బృందం సోమవారం మాచర్ల టౌన్‌లో పర్యటించింది. తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, వైద్య అధికారులతో కలిసి కరోనా కేసులపై సమీక్ష జరిపారు.

మాచర్లలో తొలి కరోనా పాజిటివ్ కేసు నమోదు నుండి మే 16వ తేదిన నమోదు అయిన కరోనా పాజిటివ్ కేసు వరకు వివరాలు సేకరించారు. పాజిటివ్ కేసులు రావటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స, క్వారంటైన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిరిగి కేసులు నమోదు కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం సూచించిన సూచనలను, గైడ్‌లైన్స్‌ను అమలు చేయాలని ఆదేశించారు. సమీక్షలో కేంద్ర బృంద ప్రోపసర్స్ బాబిపాల్, నందిని భట్టాచార్యా, శోభారాణి, తహశీల్దార్ చినవెంకయ్య, కమీషనర్ గిరికుమార్, సిఐలు రాజేశ్వరరావు, భక్తవత్సలరెడ్డి, డాక్టర్లు వెస్లి, శివలీల, జయప్రకాష్, మున్సిపల్ ఎఇ శ్యామూల్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

(విన్యూస్, బంటుమిల్లి): బంటుమిల్లిలో తెలుగుదేశంపార్టీ ఎంపీపీ అభ్యర్థి అంగర రంగనాథ్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ మజ్జిగ పంపిణీచేశారు. ఈ వేసవిలో ప్రజల దాహం తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగడుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి. సి.కార్పొరేషన్ మాజీ డైరెక్టర్

బొల్లా వెంకన్న,బంటుమిల్లి మండల టీడీపీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, కార్యదర్శి బొర్రా కాశీ,టీడీపీ నాయకులు అంగర మోహనరావు, పెడన నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు, బంటుమిల్లి మండల ఎంపీపీ అభ్యర్థి అంగర రంగనాథ్, ఈడే ధర్మారావు, ఈడేవెంకన్న, డాక్టర్ ఆలీ బాషా,డాక్టర్ ఆంజనేయులు, బొర్రా సూరిబాబు,కన్నబాబు, ఆకునూరి రత్న కుమార్, షేక్ రహిమున్నిసా,ఎండీ జరీనా, భూపతి రమేష్,యార్లగడ్డ కిషోర్,మరియు చిల్లిముంత నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

51వ రోజుకు చేరిన సేవా కార్యక్రమాలు

(విన్యూస్, కలిదిండి) : కలిదిండిలో సోమవారం నాటికి 51 వరోజుకి చేరాయి. ఆర్థిక సహాయం చేసిన దాత దుర్గా చిన వెంకన్న జ్ఞాపకార్థం వీరి కుమారులు పెద్దిరాజు, వెంకటరత్నం వీరికి మానవత సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు. కరోనా లాక్ డౌన్ సందర్భంగా కలిదిండి, కోరుకొల్లు గ్రామాల చెక్ పోస్టు, ఆసుపత్రులు, సెంటర్లో నిరంతరం సేవలు చేస్తున్న పోలీస్, వైద్య సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, వాలంటీర్ లకి మజ్జిగ, చక్కర కేళి పండ్లు ని అందజేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు చైర్మన్ పెటేటి వివేకానంద , అవేర్నెస్ పర్సన్ ప్రత్తి

శ్రీనివాసరావు, మారుబోయిన రత్నారావు, కట్టా వెంకట్రామయ్య, మావులూరి బాబురావు , చిట్టూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ప్రభుత్వం లాక్ డౌన్ పెంచిన కారణంగా ఈ నెలాఖరు 31వరకు మానవత సంస్థ సేవలు కొనసాగిస్తామని చైర్మన్ వివేకానంద తెలిపారు.

నిరసనల మధ్య ముగిసిన ఖననం

(విన్యూస్, మాచర్ల): మాచర్ల :పట్టణంలో కరోనా వైరస్‌తో మృతి చెందిన వ్యాపారి అంత్యక్రియలు అధికారులకు పెద్ద సమస్యగా మారింది. స్థానిక 15వ వార్డుకు చెందిన ఎరువుల వ్యాపారి కరోనా వైరస్‌తో మృతి చెందిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం ప్రభుత్వ వైద్యశాలలో అతను చికిత్స పోందుతూ మృతి చెందగా, అతనికి కరోనా పాజిటివ్ అని నిర్ణారణ కావటంతో అతని కుటుంబ సభ్యుల అందరిని క్వారంటైన్‌కు తరలించారు. కరోనా వైరస్ అని తెలటంతో అతని మృత దేహం వైపు తోంగి చూసే నాధుడు లేకుండా పోయినారు. ఆదివారం సాయంత్రం వరకు ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురి గదిలోని మృతదేహాన్ని చీకటి పడిన తరువాత పురపాలక సంఘ సిబ్బంది ద్వారా కట్టుదిట్టంగా ప్యాక్ చేసిన మృతదేహాన్ని ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మలమడక రహదారిలోని చంద్రవంక ఓడ్డున ఉన్న శ్మశానావాటికలో గోయ్యిని కూడ తవ్వించారు. ఈ సంగతి తెలుసుకున్న స్థానికులు మృత దేహంను ఈ ప్రాంతంలో ఖననం చేయాడానికి వీలు లేదంటు ఆందోళనకు దిగారు. అర్ధరాత్రి 12 గంటల వరకు కూడ స్థానికులు ఆందోళనను విరమించకపోవటంతో అధికారులు అక్కడ ఖననం చేసే ఆలోచన లేదని ప్రకటించి స్థానికులను శాంతింప చేశారు. ఆ తరువాత అధికారులు మరో ప్రాంతంలో మృతదేహంను ఖననం చేసేందుకు తరలించి పని పూర్తి చేశారు. పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి వ్యాపారాలు చేస్తు ఎంతో మందితో సత్సంబంధాలు కల్గి ఉండి, బంధువర్గం కూడ అధికంగా ఉండి ఆనాధ శవంలా అంత్యక్రియలు కూడ అత్యంత విషాదకర రీతిలో జరగటం పలువురి మనస్సులను కలిచివేసింది. ఇటువంటి మరణం మరోకరి రాకుడదంటు స్థానికులు చర్చించుకుంటున్నారు.

స్వచ్ఛందంగా కోవిడ్ పరీక్షలకు తరలివస్తున్న వ్యాపారులు

(విన్యూస్, మాచర్ల): పట్టణంలో ఎరువుల వ్యాపారి కరోనా వైరస్‌తో మృతి చెందటంతో గత 3 రోజులగా వ్యాపార వర్గాలలో కలకలం మొదలైంది. ప్రధాన కూడళ్ళలో ఎరువుల వ్యాపారం చేసే వ్యాపారి అక్కడ వ్యాపారులతో రోజు కలిసిమెలిసి తిరిగటం, లావాదేవిలు జరపటం అనుకోకుండా కరోనా మృతి చెందటంతో వ్యాపార వర్గాలలో ఆవేదన మొదలైంది. వ్యాపారి మృతి అనంతరం పోలీసుశాఖ అధికారులు అతనితో కలిసి,మెలిసి తిరిగిన వారు, వ్యాపార లావాదేవిలు నడిపిన వారు కరోనా పరీక్షలు చేయించుకోవాలని కోరగా షుమారు 60 మంది స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అధికారులు వీరందరిని అభినందిస్తూ కోవిడ్ 19 పరీక్షలు జరుపుతున్నారు.

మాచర్ల నుండి రాజస్థాన్‌కు వలస కూలీలు తరలింపు

(విన్యూస్, మాచర్ల): మాచర్ల పట్టణంలో వివిధ పనులు చేసేందుకు రాజస్థాన్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన వలస కూలీలు లాక్‌డౌన్ వలన గత 2 నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. వీరంతా తహశీల్దార్ చినవెంకయ్యకు తమ గోడు చేప్పుకోవటంతో ఆయన జిల్లా కలెక్టరు అనుమతితో నాడు ప్రత్యేక బస్సుల ద్వారా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాచర్ల టౌన్‌లోని 10 మంది,వెల్దుర్తి మండలంలోని 11మంది, దుర్గిలోని 7గురిని బస్సులో ఎక్కించుకుని నంభూరు రైల్వే స్టేషన్‌లోని అధికారులకు అప్పగించనున్నారు. మాచర్ల డిపో మేనేజరు సత్యనారాయణ 1 బస్సును ఏర్పాటు చేశారు. దీంతో రాజస్థాన్, బీహర్‌ల నుండి వచ్చిన వలస కూలీలు సోమవారం మాచర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద బస్సులు ఎక్కి ఆనందంగా తరలివెళ్ళారు.

నాటు సారా తరలిస్తున్న 3గురు వ్యక్తుల అరెస్టు, 26లీటర్ల నాటుసారా స్వాదీనం

(విన్యూస్, మాచర్ల): స్థానిక ఎక్సైజ్‌పోలీసులు జరిపిన దాడులలో 3గురు వ్యకులను అరెస్టు చేసి, 26 లీటర్లు నాటు సారాను స్వాదీనం చేసుకుని, 2 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. మండలంలోని హననాబాద్‌తండా నుండి కొప్పునూరు గ్రామంకు 10 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా, కేతవత్ వెంకటరామానాయక్‌ను అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనంను సీజు చేశారు. మాచర్ల 8వ వార్డుకు చెందిన

ముడావత్ శివనాయక్, బాణావత్ గోపినాయక్‌లను వెల్దుర్తి మండలం, మండాది గ్రామం వద్ద తనిఖి చేసి 16లీటర్ల నాటు సారాను స్వాదీనం చేసుకుని ద్విచక్ర వాహనంను సీజ్ చేసినట్లు సిఐ కోండారెడ్డి తెలిపారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

LOANS
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

LOANS
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT : 9491624334

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

గృహోపకరణాలు తరలిస్తున్న లారీ దగ్ధం - 15 లక్షలు నష్టం

(విన్యూస్, నెల్లూరు) : నెల్లూరు జిల్లా ఆత్మకూరు సమీపంలో సోమవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు లారీ దగ్ధమైంది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న రూ.15 లక్షల విలువైన ఎలక్ట్రికల్ గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. నెల్లూరు షోరూమ్ నుంచి కడప షోరూంకు సామగ్రి తరలిస్తున్న క్రమంలో నెల్లూరు పాలెం సమీపంలోకి చేరుకునేలోగా బ్యాటరీలో మంటలు వచ్చాయి. స్థానికులు కేకలు వేయడంతో డ్రైవర్లు, క్లీనర్ అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసేలోగానే వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి.

చింతలపూడి లో కూరగాయలు పంపిణీ

(విన్యూస్, పొన్నూరు) : పొన్నూరు మండలంలోని చింతలపూడి గ్రామంలో సోమవారం చిగురుపాటి యూత్ ఆధ్వర్యంలో లాక్డౌన్ బాధితులు కోసం ఏర్పాటు చేసిన కాయగూరలు కిట్లను స్థానిక ఎమ్మెల్యే కీలారి వెంకట రోశయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, డాక్టర్ ఎన్. రూత్ రాణి,డాక్టర్ ఎన్. రవీంద్ర నాద్ ఠాగూర్,మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణిప్రసాద్,కోట శ్రీనివాసరావు, వడ్రాణం ప్రసాదరావు,బోయిన శివ నాగరాజు,బొద్దులూరి రాంగారావు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ కరోనా మహమ్మారిని తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

అధిక ధరలను విక్రయించే పెద్ద షాపులను వదిలిపెట్టి చిన్న షాపులపై ప్రతాపం...

కావలి తూనికల కొలతల అధికారులు తీరుపై మర్రిపాడు లో విస్మయం.

(విన్యూస్, మర్రిపాడు) : లాక్ డౌన్ ప్రకటించిన నాటి నుండి నేటి వరకు మండల కేంద్రమైన మర్రిపాడు తో పాటు వివిధ మండల గ్రామాల్లో ప్రజలను దోచుకుంటున్న పెద్ద షాపులను వదిలిపెట్టి చిన్న షాపులపై ప్రతాపం చూపి తాము తనిఖీలు నిర్వహించినట్లు పేరుకోసం తూనికలు మరియు కొలతల శాఖ కావలి విభాగపు అధికారులు వ్యవహరించిన తీరుపై మర్రిపాడు లో సర్వత్ర ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర సరుకులు ప్రొవిజేన్స్ విక్రయించి ప్రజలను దోచుకుంటున్న పెద్ద షాపును వదిలి చిన్న షాపుల పై కేసులు నమోదు చేయడంలో ఆంతర్యమేమిటని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు మర్రిపాడు మండలం లో అధిక రేట్లతో ప్రజలు దోచుకో పడుతున్నారని వివిధ దినపత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి దీనితో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఈ అధికారులు మండల కేంద్రమైన మర్రిపాడు డిసీ పల్లి లో చిన్న చిన్న బంకులను తనిఖీ చేసి మూడు కేసులు నమోదు చేసినట్లు ఘనంగా ప్రకటించారు బడ్డీ బంకులో సిగరెట్లు బీడీలు ఇతర తినుబండారాలు విక్రయిస్తారు పెద్ద షాపులలో ఉప్పు, పప్పు ,బియ్యం ,చింతపండు మిర్చి, పప్పు ధాన్యాలు లాంటి నిత్యావసరాలు అన్ని అమ్ముతారు అలాంటి షాపులను విడిచిపెట్టి ప్రజలు పెద్దగా వినియోగించని వస్తువులు అన్ని చిన్న షాపులపై తనిఖీ చేసి కేసులు నమోదు చేయడం పట్ల ప్రయోజనం ఏమిటి అని ఆ అధికారులే తెలియజేయాలి అసలు వారిని వదిలి పెట్టి కొసరు వారిని పట్టుకున్న సామెత వీరి చర్యలు గుర్తుకు తెస్తుంది తూనికల కొలతల శాఖ అధికారులు నిజంగా కేసులు నమోదు చేయదలిస్తే ప్రజలను దోచుకుంటున్న పెద్ద షాపులను తనిఖీ చేసి సదరు షాపుల పై కేసు నమోదు చేయాలని మండల ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్ద షాపు యజమానులపై దృష్టిసారించి ప్రత్యేక తూనిక బృందాల ద్వారా ప్రజలను దోచుకుంటున్న షాపుల పై దాడులు నిర్వహించాలని మండల ప్రజానీకం సూచిస్తున్నారు.

విద్యుత్ చార్జీల పెంపుదల ను నిరసిస్తూ ములుకుదురు లో ధర్నా

(విన్యూస్ , పొన్నూరు) : విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ సీపీఐ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో ని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్ నాయకత్వంలో జరిగిన ఈ ధర్నా లో సీపీఐ ములుకుదురు గ్రామ కార్యదర్శి కాటూరి బుల్లి వెంకటేశ్వర్లు,తాడిశెట్టి శివనాగేశ్వరరావు, ముద్రబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పెంచిన విద్యుత్ చార్జీల ను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. షేక్ గౌస్ ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ లాక్ డౌన్ నేపథ్యంలో పేదలు,అసంఘిటిత రంగ కార్మికులు,వలస కూలీలు ఉపాధి కోల్పోయి దుర్భర జీవితం గడుపుతుంటే విద్యుత్ స్లాబు రేట్లు పెంచడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ విధానం లో మార్పులు తెచ్చి పేదలకు, రైతులకు విద్యుత్ అందకుండా చేసే విధానాలను తయారు చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ వేసిన ఉద్యమ బాటను ప్రజలంతా అనుసరించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఒక వినతిపత్రం సమర్పించారు.

పని అయినా చూపండి, బువ్వ అయిన పెట్టండి, అంటూ,

(విన్యూస్, సుజాతనగర్) : మండలం లో ఎం పీ డీ వో, కార్యాలయం ముందు, ప్లేట్లతో, ఉపాధి కూలీలు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో, ధర్నా చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో, జిల్లా అధ్యక్షులు జాటోత్ కృష్ణ.. సిఐటియు జిల్లా నాయకులు, ఈర్ల రమేష్, జి భాస్కర్, బచ్చలకూర శ్రీనివాస్, తిరుప మా, శైలజ, పాల్గొన్నారు, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని, స్థానిక ఏపీఓ కి ఇవ్వడం జరిగింది, సమస్యను వెంటనే. పరిష్కరిస్తామని ఏ పీ ఓ హామీ ఇచ్చారు.

రైతులకు నష్ట పరిహారం, దారిద్ర దిగువ ఉన్న వారందరికీ పది వేలు ఇవ్వాలని డిమాండ్- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గాజుల ఖాదర్ భాషా

(విన్యూస్, పులివెందుల) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రమేష్ రెడ్డి, కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ప్రజా శ్రేయస్సు కొరకు తమ డిమాండ్లు వెంటనే అమలు పరచాలని మాజీ మార్కెట్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి గాజుల ఖాదర్ భాష ఉదయం 8:30 నిమిషాల నుండి రాత్రి 8:30 వరకు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సేవలు మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ లను మూసివేయడం ద్వారా ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం వాటి ప్రయోజనాలు పూర్తిగా దెబ్బ తీసిందన్నారు. అతి తక్కువ ధరలకే భోజన సౌకర్యం అందించే ఈ పథకాన్ని ప్రభుత్వం వెంటనే పున: ప్రారంభించాలన్నారు. మరియు అసంఘటిత కార్మికులైన లక్షలాది మందికి గత తెలుగుదేశం ప్రభుత్వం వీలు కల్పించిన చంద్రన్న బీమా ను తిరిగి ఏర్పాటు చేసేందుకు

వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టక పని చేస్తున్న సందర్భంలో కార్మికులు మృతి చెందిన, ప్రమాదవశాత్తు గాయాలు పాలైన ఈ పథకం అప్పట్లో వారిని వారి కుటుంబీకులను ఆర్థికంగా ఎంతో ఆదుకునేది ఇప్పుడు ఆ పథకం లేక కార్మికులు తీవ్ర ఆందోళన మధ్య పని చేయాల్సి వస్తుందని విమర్శించారు. కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో ఎక్కడ పనులు జరగక రాష్ట్రంలో వేలాది కుటుంబాలు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతూ పస్తులు గడపవలసి వస్తుందన్నారు. ప్రతి ఇంటికి పదివేలు అందజేయాలని లేని పక్షంలో తినడానికి తిండి లేక ఎన్నో కుటుంబాలు ఆకలి చావులకు గురి కాక తప్పదు అన్నారు. కరోనా లాక్ డోన్ సందర్భంగా ప్రజలకు ప్రాణాలు రక్షించుకోవడం కోసం నిరంతరం శ్రమిస్తున్న అధికారులకు మరియు పోలీసులకు. జర్నలిస్టులకు రక్షణ కిట్లు ఇవ్వాలని కోరారు. ఈ నిరాహార దీక్షకు ఫోన్ ద్వారా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాయచోటి టిడిపి ఇన్చార్జ్ రమేష్ రెడ్డి,రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కడప ఇన్చార్జి అమీర్ భాషా సంఘీభావాన్ని తెలిపారు.

రంజాన్ తొఫా పంపిణీ

(విన్యూస్ , పొన్నూరు) : స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య సౌజన్యంతో వైకాపా పట్టణ నాయకులు షేక్ నాజర్ ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా ను సోమవారం స్థానిక లయన్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ మజీద్ లకు చెందిన మౌజన్ లు,ఇమామ్ లకు స్థానిక శాసనసభ్యుడు కీలారి వెంకట రోశయ్య పంపిణీ చేశారు.

నూతన వస్త్రాలు, రంజాన్ తొఫా అందించి వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాజర్, షేక్ పెద్ద గఫారి, డాక్టర్ రూత్ రాణి,డాక్టర్ రవీంద్ర నాద్ ఠాగూర్, బోయిన శివనాగరాజు, వడ్రాణం ప్రసాదరావు, కోట శ్రీనివాసరావు, బొద్దులూరి రాంగారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మౌన దీక్ష

(విన్యూస్, పొన్నూరు) : విద్యుత్ చార్జీల పెంపుపై సీపీఐ చేపట్టిన నిరసన లో భాగంగా పొన్నూరు లో సీపీఐ కార్యాలయం వద్ద మౌన దీక్ష జరిపారు. ఈ దీక్షనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ లాక్ డౌన్ నేపథ్యంలో కరోనా సాకుతో ప్రభుత్వం ప్రజాసమస్యలపై పోరాటాలు చేయకుండా రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల

నోళ్ళు నొక్కేసిందని విమర్శించారు. విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి పేద బడుగు వర్గాలపై పెను భారం మోపిందన్నారు. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఆరేటి రామారావు తో పాటు సీపీఐ స్థానిక నాయకులు సాతులూరి రమేష్, ముళ్ల మరియదాస్, నిమ్మకాయల వెంకటేశ్వర్లు,దేవరకొండ శ్రీను,పత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు,కూరగాయలు

(విన్యూస్, పెడన రూరల్) : కరోనా లాక్ డౌన్ మొదలైనప్పటినుంచి నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ఇప్పటి వరకు సుమారుగా 15,000 మందికి భోజనం పంపిణీ చేసారు. అలానే సుమారు 300 మందికి బియ్యం, నిత్యావసర సరుకులు,కూరగాయలు కిట్ గా చేసి అందించారు. అవకాశం ఉన్న ప్రతి సారి నిరుపేదలను గుర్తించి వారికి పండ్లు,జ్యూస్ లు,బటర్ మిల్క్ అందిస్తూనే ఉన్నాం. ఈ ఉదయం పెడన,బ్రహ్మపురం,ముంజులూరు, బోరపతిపాలెం, కట్లపల్లి ప్రాంతాల్లో 150 మందికి టిఫిన్ అందజేయడం జరిగింది అలాగే 30 నిరుపేద కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు,కూరగాయలు కిట్ గా అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మామిళ్ల ఈశ్వర్ కుమార్,సెక్రెటరీ మోతుకూరి వెంకటేష్,అద్దంకి కొండబాబు,పిల్లా అశోక్ కుమార్,మోతుకూరి పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో డిశ్చార్జ్ అయిన 9 మంది కరోనా రోగులు

(విన్యూస్,నెల్లూరు): కరోనా వైరస్ సోకి ఐసోలేషన్ లో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్న 9 మంది బాధితులను నెల్లూరులో వైద్యాధికారులు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. కోయంబేడు తో సంభందం ఉన్న కేసులు భయటపడక ముందు వీరికి కరోనా సోకింది. వైద్యులు వారిని నారాయణ హాస్పిటల్ లోని ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందజేశారు. చికిత్సా కాలం పూర్తయిన నేపద్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు దఫాలు పరీక్షలు నిర్వహించారు. రెండు దఫాలు 9 మందికి నెగటివ్ రావడంతో సోమవారం ఉదయం వారిని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేసి అంబులెన్స్ లో ఇళ్లకు పంపారు. మరో 14 రోజులు ఇంట్లోనే ఉండాలని వారికి సూచించారు. నెల్లూరులోని మూలాపేట, కోటమిట్ట, స్టోన్ హౌస్ పేట ప్రాంతాలకు చెందిన 7 మంది, వాకాడు చెందిన ఇద్దరు డిశ్చార్జ్ అయిన వారిలో ఉన్నారు. 9 నెలల పసికందుకు కూడా ఇటీవల కరోనా లక్షణాలు భయటపడటంతో చికిత్స అందజేసి ఇవాళ డిశ్చార్జ్ చేశారు. దీంతో ఇప్పటి వరకూ జిల్లాలో డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 103కి చేరింది.

స్వస్థలాలకు 44 మంది వలస కార్మికులు

(విన్యూస్ , పొన్నూరు) : కరోన లాక్ డౌన్ సందర్భంగా పొన్నూరు పరిసర ప్రాంతాల్లో పని చేస్తున్న వలస కార్మికులు 44 మందిని స్వస్థలాలకు పంపారు అధికారులు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నస్సుల ద్వారా వీరిని నంబూరు తరలించారు. అక్కడి నుండి వీరు ప్రత్యేక రైలులో స్వస్థలాలకు వెళతారని తహశీల్దార్ పద్మనాభుడు తెలిపారు. వీరికి పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వారు బిస్కెట్ ప్యాకెట్లు ,మజ్జిగ అరటి పండ్లు అందించారు. సీడీపీఓ వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో లక్ష్మీ డిజిటల్స్ యజమాని బండారు ఉమా మహేశ్వరి ,కార్యకర్తలు సుకన్య ,రామ లక్ష్మీ ,విజయ కుమారి లుపాల్గొన్నారు. కర్లపాలెం 3 బాపట్ల 1 పొన్నూరు 30 బీహార్ ,రాజస్థాన్ పొన్నూరు 10 మంది 44 మంది కార్మికులున్నారు.

ముస్లిం సోదరులకు ఈప్తార్ విందు ఏర్పాటు చేసిన వెలివేల చినబాబు ..

(విన్యూస్, బంటుమిల్లి) : రంజాన్ పండుగా సందర్భముగా అల్లాహ్ ప్రార్థనలు చెస్తూ ఉపవాసం దీక్షలు చెస్తున్న మహమ్మదీయ సోదరులకు వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి , కృష్ణ జిల్లా పెడన నియోజకవర్గం .బంటుమిల్లి ఎంపీపీ అభ్యర్థి వెలివేల చినబాబు తాను లాక్ డౌన్ ను గౌరవిస్తూ వెయ్యి చికెన్ బిర్యానీ ప్యాకెట్లను స్వయంగా అయన తన స్వగృహ%శీ%లో తయారు చేయించి సోమవారం సాయంత్రం ఈప్తార్ విందుగా బంటుమిల్లి మసీదు దగ్గర నుంచి డోర్ టు డోర్ అందించారు . ఈ సందర్భముగా చినబాబు మాట్లడుతూ తనకు పెడన శాసన సబ్యులు జోగి రమేశ్ యిచ్చిన స్ఫూర్తి ఎనలేనిదని , అయన బాటలో నడుస్తూ పదిమందికి సేవ చెయ్యటం చాల సంతోషంగా ఉందని , ముస్లిం సోదరులకు ఈ ఉపవాస కాలం లో విందు ఏర్పటు చాల ఆనందాన్ని ఇచ్చిందని ముందు ముందు ఇంకా మరిన్ని సేవ కార్యక్రమలు చేస్తామని చినబాబు అన్నారు . ఈ కార్యక్రమంలో కమాల్ బాషా , కొల్ల శేకర్ , గౌరి బాల, కొప్పర్తి సుబ్బారావు , పాము పుప్ప , పెపెటీ వీరబాబు ,పట్టపు బుజ్జి , గుడవల్లి రాజు , సుజ్ఞానం మహెష్ , ఫకీర్ అహ్మద్ , మహమ్మద్ నూర్ ,ప్యారి , చినబాబు యువసేన రాజులపాటి జ్యోతిబాబు , పి .నాగపణి , అర్జమంచి , నాని తదితరులు పాల్గొన్నరు .....

రజక వృత్తి దారులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల నిరసన

(విన్యూస్, భద్రాద్రికొత్తగూడెం) : కరోనా మూలంగా వృత్తి ఉపాది కోల్పోతున్న రజక వృత్తిదారులకు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు 17 జిల్లాల్లో 250 కుటుంబాలు ఇంటి నుండి వృత్తి పరికరాలతో కుటుంబ సమేతంగా దీక్షలు నిర్వహించి నిరసనలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్రకార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ లాక్ డౌన్ మూలంగా వృత్తి ఉపాది కోల్పోయిన రజక కుటుంబాలకు 10,000 రూ,, అందివ్వాలి. వృత్తిపై ఆదారపడి జీవించే వారికి 25 లక్షల రూ,, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, లాండ్రీ దుకాణాలు,దోబీ ఘాట్లకు కరెంట్ బిల్లు మాఫీ చేయాలన్నారు. ఆసుపత్రిల్లో ఖాళిగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం వృత్తి ఆదారిత ఋణాలు మంజూరు చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు గుమ్మడిరాజు నాగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ యం.బాలకృష్ణ,వడ్డేమాను శ్రీనివాస్ ,సి హెచ్ ముసలయ్య, చెరుకు పెద్దులు,రాష్ట్ర సహాయ కార్యదర్శులు జ్యోతిఉపేందర్,పావిరాల రాములు,,చిలుకేశ్వరం మల్లేశం, కే బాబు, రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు కుటుంబాలతో నిరసన కార్యక్రమాల్లోపాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279